క్లుప్తంగా

24 నుంచి క్రికెట్ పోటీలు

చింతలమానెపల్లి: మండలంలోని గూడెం గ్రామంలో ఈనెల 24 నుంచి కోనేరు చారిటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 50,001లు, రెండో బహుమతిగా రూ. 30,001 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 8639913975, 9014836595, 9834951652 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఆసిఫాబాద్‌అర్బన్: జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరెకుల సంఘం వైస్ చైర్మన్‌గా తిరుపతి పాటిల్

చింతలమానెపల్లి: ఆరెకుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్‌చైర్మన్‌గా చింతలమానెపల్లి మండల కేంద్రానికి చెందిన సాయిరె తిరుపతి పాటిల్ ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో జరిగిన ఆరెకుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికలలో తిరుపతిని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ, గౌరవ అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రాంబాబు, మోర్తాల చందర్ రావు, అంజన్ రావు, స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబర్ రావులు తిరుపతిని శాలువాతో సన్మానించారు.

ఆలయ కమిటీ పదాధికారులకు సన్మానం

కాగజ్‌నగర్‌టౌన్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రతిష్ఠించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ పదాధికారులను సన్మానించారు. మంగళవారం ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు శ్రీ బాచంపల్లి కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకం జరిపారు. 1997లో అధ్యక్షుడిగా వ్యవహరించిన మురళీధర్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి శెట్టి శంకరయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉపాధి పనులపై అవగాహన

వాంకిడి: ఉపాధిహామీ పనులపై మంగళవారం మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో తిరుగుతూ కూలీలకు అధికారులు అవగాహన కల్పించారు. ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు ఉపాధి పనులకు వెళ్లవచ్చని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి విలాస్ తదితరులు ఉన్నారు.

గ్యాస్ వాడకంపై అవగాహన

కెరమెరి: మండలంలోని సాంగ్వి గ్రామంలో గ్యాస్ వాడకంపై మంగళవారం ఎస్ఆర్ఆర్ హెచ్‌పీ గ్యాస్ వాంకిడికి చెందిన ప్రొప్రైటర్ ఎల్.రాజేశ్వర్ అవగాహన కల్పించారు. సర్పంచ్ తొడోసం జగన్నాత్‌రావు, గ్రామ పటేల్ హన్మంతు, ఏఎన్ఎం శోభా, ఆశా వర్కర్ గేడా బాదుబాయి తదితరులు ఉన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

కౌటాల: వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెలిశాల క్రిష్ణమాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలను క్రమబద్ధీకరించి, పదోన్నతులు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి రెండేళ్లు అవుతున్నా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏలు భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కెరమెరి: జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ సమీపంలో మంగళవారం నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడేను బంజారా (లంబాడా) సంఘం ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయులు ఆడే ప్రకాశ్, రాథోడ్ సుభాష్, గోవింద్, కిరణ్, రవి, ఆత్మరాం, సుభాశ్, శంకర్, చరణ్, తదితరులు ఉన్నారు.

పట్టు సాధిస్తే పదిలం



కౌటాల పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు

- నేటి నుంచి పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలు
- జిల్లాలో 6670 మంది విద్యార్థులు
- భయం వీడాలంటున్న ఉపాధ్యాయులు

కౌటాల / కెరమెరి / ఆసిఫాబాద్‌రూరల్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతో పాటు వారికి ప్రభుత్వం అల్పాహారం సైతం అందిస్తోంది. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో నేటి నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తేనే మంచి మార్కులు సాధించవచ్చని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

రెండుసార్లు ప్రీ ఫైనల్స్..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలిపి 155 ఉండగా 6670 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలోని 58 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2846 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. గతంలో ప్రతీ సబ్జెక్టుకు రెండు పేపర్లు, హిందీకి ఒకటి మొత్తంగా ఆరు సబ్జెక్ట్‌లకు 11 పేపర్లు ఉండేవి. గతేడాది సిలబస్ తగ్గించి ఆరు పరీక్షలు నిర్వహించారు. 11 పేపర్లు ఉన్నప్పుడు ప్రతీ సబ్జెక్టుకు రెండు రోజులు చదవడానికి అవకాశం ఉండేది. ఒక పేపర్‌లో తక్కువ మార్కులు వస్తాయని భావించినా, రెండోదానిలో తెచ్చుకోవడానికి కృషి చేసేవారు. ప్రస్తుతం ఒక సబ్జెక్టుకు 80 మార్కులు కాగా మిగతా 20 మార్కులు ఎఫ్ఏలో వచ్చినవి కలుపుతారు. విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఫైనల్ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు వీలుగా ఈ నెల 22 నుంచి ఒకసారి, మార్చి 14 నుంచి రెండోసారి ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రత్యేక తరగతులు

జిల్లాలోని అన్ని ఉన్నత, ఆశ్రమ, కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంకాలం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పదిలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

పరీక్షలు ఇలా..

22న తెలుగు, 23న హిందీ, 24న ఆంగ్లం, 25న గణితం, 27న జనరల్ సైన్స్, 28న సాంఘిక శాస్త్రం పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ్ బాబు తెలిపారు.

విద్యార్థులు భయం వీడాలి



విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలి. పది ప్రీఫైనల్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తే వార్షిక పరీక్షల్లో పట్టు సాధించవచ్చు. పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. ప్రత్యేక తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

– మార్త రమేశ్, హెచ్ఎం, కౌటాల

వందశాతం ఫలితాలపై కసరత్తు



ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల సరళిని అంచనా వేసేందుకు ప్రీఫైనల్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఆయా పాఠశాల హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేశాం. ఈ ఏడాది వందశాతం ఫలితాలు సాధించేందుకు కసరత్తు చేస్తున్నాం. అందుకు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

– అశోక్, డీఈవో, ఆసిఫాబాద్

అంగన్‌వాడీ కేంద్రాలకు గూడు కరువు



ఆరుబయట కొనసాగుతున్న జగన్నాథ్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రం

- సొంత భవనాలు లేక ఇక్కట్లు
- జగన్నాథ్‌పూర్‌లో ఆరుబయటే కొనసాగుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు

కాగజ్‌నగర్‌రూరల్: పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువయ్యాయి. దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కాగజ్‌నగర్ డివిజన్ అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో కాగజ్‌నగర్, దహెగాం మండలాల్లో 173 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో కేవలం కాగజ్‌నగర్ మండలంలో 9, దహెగాం మండలంలో 8 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగతా కేంద్రాలన్నీ నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవనాల్లో, కిరాయి ఇళ్లలో కొనసాగుతున్నాయి.

సౌకర్యాల లేమి..

ఆయా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లలు 5315 మంది, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు 4283 మంది, గర్భిణీలు 964 మంది, బాలింతలు 1195 మంది లబ్ధి పొందుతున్నారు. అయితే పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు ప్రతీరోజు పాలు, ఉడకబెట్టిన కోడిగుడ్లతో పాటు పోషక విలువతో కూడిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాల్సి ఉంటుంది. అయితే సొంత భవనాలు లేకపోవడంతో వంట చేసే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో లబ్ధిదారులతో పాటు సిబ్బంది కూడా తీవ్ర అవస్థలు పడుతున్నారు. సహపంక్తి భోజనాలు చేసేందుకు కూడా స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆరుబయట అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందించాల్సి ఉంది. సొంత భవనాలు లేకపోవడం, కిరాయి ఇళ్లల్లో సరైన ఆట స్థలాలు లేకపోవడంతో చిన్నారులు ఆటపాటలకు దూరమవుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇళ్లను కిరాయి ఇచ్చేందుకు కొన్ని గ్రామాల్లో నిరాకరిస్తుండటంతో మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాగజ్‌నగర్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో పాఠశాల ఆవరణలో ఆరుబయట అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. అయినా అధికారులు ఆవైపు కన్నెత్తి చూడటం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల విషయమై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. జగన్నాథ్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

– సురేఖ, సీడీపీవో, కాగజ్‌నగర్

గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు హరీష్‌బాబు

సిర్పూర్(టి): గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా పోడు భూముల పట్టాలివ్వాలని బీజేపీ సిర్పూర్(టి) నియోజకవర్గ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని భూపాలపట్నంలో బీజేపీ భరోసా శక్తి కేంద్రం వీధి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సర్వేల పేరిట కాలయాపన చేస్తుండటం దారుణమన్నారు. మండల అధ్యక్షుడు ఎల్ములే శంకర్, మండల ఇన్‌చార్జి ముత్తు అశోక్, భజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు జాగిరి రమేష్, రాచర్ల మహేష్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షుడు భనార్కర్‌సాయి, కిర్మరేశ్యాంరావ్, అల్వా శ్రీశైలం, చెన్నమల్లు, సంతోష్, రాజేష్, సుభాష్, గట్టు నందారాం, లచ్చన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని గాలికొదిలేశారు..

కాగజ్‌నగర్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం కాగజ్‌నగర్ పట్టణ అభివృద్ధిని గాలికొదిలేసిందని సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సర్దార్ బస్తీ, కౌసర్‌నగర్, నౌగాంబస్తీ ప్రాంతాల్లో ప్రజాగోస– బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని మాట్లాడారు. సిర్పూర్ పేపర్ మిల్లు కాలుష్యం కారణంగా ఎంతో మంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, కాలుష్యాన్ని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రానున్నది బీజేపీ ప్రభుత్వమే

వాంకిడి: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వివిధ బూత్‌లల్లో ప్రజాగోస బీజేపీ భరోసా అనే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్యకర్తలు సైనికులుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. మండల అధ్యక్షుడు రామగిరి శ్రవణ్, నాయకులు కృష్ణకుమారి, లక్ష్మి, మారుతి తదితరులు ఉన్నారు.

బెజ్జూర్: రానున్న రోజుల్లో కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది డబుల్ ఇంజన్ ప్రభుత్వమేనని బీజేపీ బెజ్జూర్ మండల అధ్యక్షుడు జాడి డిగంబర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పోతేపెల్లి గ్రామంలోని శక్తి కేంద్రాలలో ప్రజాగోస –బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. మండల ఇన్‌చార్జి సమీర్ గుప్తా, రాంటెంకి సురేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మెర తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ, మాజీ వైస్‌ఎంపీపీ తాళ్ల రామయ్య, మాజీ సర్పంచ్ వసీఉల్లాఖాన్, ఉప సర్పంచ్ కోర్తే తిరుపతి, తెల బాపు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులు హక్కుల కోసం పోరాడాలి

రెబ్బెన: కల్లు గీత కార్మికుల హక్కుల కోసం గీతా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసరి అంజనేయులుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో మోకుదెబ్బ మండల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మోకుదెబ్బ రెబ్బెన మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు అనిల్‌గౌడ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, నాయకులు ఇంద్రసేనగౌడ్, సతీష్, శంకర్ గౌడ్, ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా చిరంజీవి గౌడ్

మోకుదెబ్బ రెబ్బెన మండల అధ్యక్షుడిగా మోడెం చిరంజీవిగౌడ్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కందునూరి ఇంద్రసేనగౌడ్, ప్రధాన కార్యదర్శిగా మండల శంకర్‌గౌడ్, కార్యదర్శిగా నవీన్‌గౌడ్, వీరమల్లుగౌడ్, కోశాధికారిగా మల్లాగౌడ్, మహేందర్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.

ఎస్పీఎంలో స్థానికులకే ఉపాధి కల్పించాలి

కాగజ్‌నగర్‌రూరల్: సిర్పూర్ పేపర్ మిల్లులో స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేశం డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ మండలం రాస్పెల్లిలో మంగళవారం ప్రజా గోస– బీజేపీ భరోసా శక్తికేంద్రం వీధి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీఎంలో స్థానికులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. ప్రతీ బీజేపీ కార్యకర్త కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ చేరేలా ప్రచారం చేయాలన్నారు. కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి ప్రసాద్, నాయకులు పుల్ల అశోక్, కుందారపు సుమన్, శ్రీకాంత్, కార్తీక్, నివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

తిర్యాణి(ఆసిఫాబాద్): అత్యవసర సమయంలో రోగులకు 108 అంబులెన్స్ సిబ్బంది మెరుగైన సేవలందించాలని 108 అంబులెన్స్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సామ్రట్ అన్నారు. తిర్యాణి మండలానికి కేటాయించిన అంబులెన్స్‌లను మంగళవారం పరిశీలించారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

బెజ్జూర్: నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం మండలంలోని సులుగుపెల్లి గ్రామంలోని తీగల ఒర్రె, సలుగుపెల్లి గ్రామంలోని నాగులమ్మ ఒర్రెపై బ్రిడ్జి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేశారన్నారు. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాల వరకు రోడ్లను నిర్మించి ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పంద్రం పుష్పలత, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం సకారాం, కోఆప్షన్ సభ్యుడు బషరత్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ కుర్సింగ ఓంప్రకాష్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల కోసం గ్రామస్తుల ఆందోళన



ఆందోళన చేస్తున్న మహిళలు

కౌటాల: తమ కాలనీకి సక్రమంగా మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడం లేదని మండలంలోని గుండాయిపేట గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు మంగళవారం గ్రామంలో ఆందోళన చేపట్టారు. గ్రామ మహిళలు మాట్లాడుతూ కాలనీకి గత రెండు నెలల నుంచి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడం లేదన్నారు. దీంతో సమీప బావుల్లోని నీటిని తాగుతున్నామని, ఆ నీటితో వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే నీటిని సరఫరా చేయాలని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. పలుమార్లు ఆందోళనలు చేసినా అధికారులు పట్టించుకోవడం ఆరోపించారు. ఎస్పీఎంకు సంబంధించిన భారీ వాహనాలతో కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే మాస్టర్ ప్లానింగ్ చేయించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు కె.రాజన్న, ముంజం ఆనంద్‌కుమార్, కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, రాజేందర్, గోడిసెల కార్తిక్, డి.రాజ్‌కుమార్, ఎస్.అశోక్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలి



రైతులతో మాట్లాడుతున్న హెచ్‌వో శాంతిప్రియ

పెంచికల్‌పేట్: ఆయిల్‌పాం సాగుకు రైతులు ముందుకు రావాలని హార్టికల్చర్ అధికారి శాంతిప్రియ అన్నారు. మండలంలోని కమ్మర్‌గాం రైతు వేదికలో మంగళవారం రైతులకు ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఆయిల్‌పాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని అన్నారు. పంట చేనులో అంతర పంటలు కూడా సాగు చేయవచ్చని, దీని ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పొర్తెటి మధునయ్య, ఇన్‌చార్జి ఏడీఏ రాజులనాయుడు, ఏఈవో శ్రీవిద్య, మాట్రిక్స్ ఆయిల్‌పాం కంపెనీ సీఈవో ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

చిన్నారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు



బాలికను పరామర్శిస్తున్న జెడ్పీటీసీ సంతోష్

రెబ్బెన: అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. మండలంలోని నక్కలగూడలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పట్నాపూర్ వెంకటేష్, పూలవతిల కూతురు గత కొన్ని నెలలుగా దవడ కిందిభాగంలో ఏర్పడిన కణితితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ మంగళవారం కణితిని పరిశీలించారు. బాలికకు అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు తిరుపతి ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాపోటీలు నిర్వహించాలి



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

కౌటాల: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాపోటీలు నిర్వహించాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అర్షద్ హుస్సేన్ అన్నారు. మండలంలోని ముత్తంపేట్ గ్రామంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకుల్లో క్రీడానైపుణ్యాలు ఉన్నాయని, వాటిని వెలికి తీసేందుకు ప్రభుత్వాలు క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండ రాంప్రసాద్, స్థానిక ఉప సర్పంచ్ దుర్గం వెంకటేశ్, రాంటెంకి మోతీరాం, సాయికృష్ణ, మహేందర్, ప్రవీణ్, అల్లూరి సంతోష్, లోహిత్, అనిల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలు విజయవంతం చేయండి



నినాదాలు చేస్తున్న కమిటీ నాయకులు

బెజ్జూర్: ఈనెల 25న కాగజ్‌నగర్ డివిజన్ స్థాయిలో నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని డివిజన్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జరుపుల బాలు నాయక్ కోరారు. మంగళవారం మండలంలోని లంబాడి తండాలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీటీసీ ధనరాజ్, సర్పంచ్ హరిలాల్, గోపి శ్యాముల్, కృష్ణప్రకాష్, గ్రామస్తులు కేసు నాయక్, శత్రు నాయక్, బిక్షపతి, మంజు నాయక్, భూక్యా సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.